**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**31.01.2016**
**విజయవాడ**

**జనవరి 30, 2016న జరిగిన పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని ప్రచురణార్థం పంపుతున్నాము. – ఆర్ లక్ష్మయ్య ఆఫీసు కార్యదర్శి**

= = = = =

## తీర్మానం

### <u>బాక్సైట్ పోరాట నాయకులపై పోలీసు నిర్భందాన్ని ఖండించండి</u>

బాక్సైట్ పోరాటంలో పాల్గొన్న సిపియం నాయకుడు చిక్కుడు అశోక్, ఇతర పార్టీ నాయకులతో సహా 18మందిపై హత్యా నేరంతో సహా 15 సెక్షన్‌లతో అక్రమ కేసులు బనాయించారు. జనవరి 8వ తేదీన వందలాదిమంది పోలీసులతో వెళ్ళి విశాఖ ఏజెన్సీలో జెర్రెల గ్రామంలో బాధితులను ఇండ్లలోనుండి అరెస్టు చేసి 13వ తేదీవరకు చిత్రహింసలు పెట్టారు. స్వయంగా విశాఖా జిల్లా ఎస్పీ చిక్కుడు అశోక్, విష్ణుమూర్తిలను స్పృహ తప్పేవరకు, లాఠీలు విరిగే వరకు కొట్టారు. మీరు బాక్సైట్ పోరాటం చేస్తారా? అని బూతులు తిట్టారు. 59మంది గిరిజనులను ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. మరో 300 మంది గిరిజనులు పాల్గొన్నారని పోలీసులు ఆరోపించారు. మావోయిస్టులు "స్వయంగా తామే జెర్రెల గ్రామ మాజీ సర్పంచ్ సాగి వెంకటరమణను హత్య చేసామని" బహిరంగంగా ప్రకటించారు. అయినప్పటికీ సిపియం, ఇతర పార్టీల కార్యకర్తలను, గిరిజన సంఘ కార్యకర్తలను పోఈసులు టార్గెట్ చేయడం కక్షపూరిత చర్య.

జెర్రెల పంచాయితీలోని వివిధ గ్రామాల్లో కర్ఫ్యూ పరిస్థితి నేటికీ నెలకొన్నది. గిరిజనులు ఈ కాఫీ సీజన్‌లో రోజూ పొలాలు వెళ్ళి పనులు చేసుకోలేకపోతున్నారు. గిరిజన ప్రాంతంలో భయానక వాతావరణం సృష్టించి పారా మిలటరీ సహాయంతో బాక్సైట్ త్రవ్వకాలు చేయాలనే టిడిపి ప్రభుత్వం కుట్రతో పోలీసులు బనాయించిన అక్రమ కేసుల్లో భాగమే ఈ నిర్భందం. ఈ వైఖరిని ప్రభుత్వం మార్చుకోవాలి. పోలీసులు బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేసి అరెస్టయినవారిని వెంటనే విడుదల చేయాలి. ప్రజాతంత్రవాదులు, మేధావులు ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని నిరసించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఐక్యంగా కలిసిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జి.వో నెం97ను విడుదల చేసి జర్రెలలో బాక్సైట్ త్రవ్వకాలకు తెర లేపింది. గిరిజనులు దీనికి నిరసనగా విశాఖ ఏజెన్సీ అంతా బంద్ జరిపి నిరసన తెలిపారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఏజెన్సీ వ్యాపితంగా అన్ని రాజకీయ పార్టీలు బాక్సైట్ త్రవ్వకాలను వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికైనా టిడిపి ప్రభుత్వం జి.వో నెం 97ను పూర్తిగా విరమించాలి. గిరిజన ప్రాంతాలలో హుద్ హుద్ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి. బాక్సైట్ ప్రాంతంలోని భూములకు పట్టాలివ్వాలి. గిరిజన ప్రాంత ప్రజలకు కనీస విద్యా, వైద్య సౌకర్యాలు కల్పించాలని సిపియం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

= = = =